
# మీ కరెంటొద్దు.. పాలనొద్దు..

## కాంగ్రెసోళ్ల మాటలపై భగ్గుమన్న రైతాంగం



### కేసీఆర్ ప్రభుత్వంతోనే కరెంటు వచ్చింది

గతంలో కరెంటు కోసం కళ్లు కాయలు కాసేలా చూడాల్సి వచ్చేది. కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇచ్చి రైతులకు మేలు చేసింది. కేసీఆర్ దయతోనే రైతులు సుఖంగా ఉన్నారు. పంటలను కొనుగోలు చేస్తున్నారు. ధరణి వచ్చాక రైతుల తిప్పలు తప్పాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో పొలాల గట్లపై రాత్రిళ్లు పడుకుని చేను తడుపుకునేవాళ్లం. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక రైతులు సుఖపడుతున్నారు.

**చిన్నంశెట్టి ఏసుబాబు, రైతు, అశ్వారావుపేట టౌన్**



### ధరణి తీసేస్తే రైతులకు కష్టాలే



రైతుల భూముల పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌ను తీసేస్తే రైతులకు మళ్లీ కష్టాలు తప్పవు. ధరణి రాకముందు రెవెన్యూశాఖలో అందరికీ లంచాలు ఇస్తేనే కొన్న భూమి మన పేరు మీదకు వచ్చేది. రిజిస్ట్రేషన్ కోసం వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేది. భూముల రికార్డులను భద్రపర్చుకోవడానికి ధరణి బ్రహ్మాస్త్రంలా మారింది. ధరణి వచ్చాకే రైతుల భూములకు భద్రత కలిగింది. రైతుబంధు వస్తుంది. రైతులకు ఇంతకుమించి ఇంకేమి అవసరం ఉంటుంది. కేసీఆర్ హయాంలో 24గంటల కరెంటు కూడా ఇస్తున్నారు. అన్నదాతలకు అన్నీ అందిస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ రావాలి. రైతులను మోసంచేసేలా భూమాతను తీసుకువచ్చే కాంగ్రెసోళ్లు వద్దు.. బీఆర్ఎస్‌కే మా మద్దతు.

**– మడకం వీరయ్య, రైతు, వైట్‌నాగారం, దుమ్ముగూడెం**

### వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ సరిపోదు



కాంగ్రెస్ నాయకులు వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ సరిపోతుందంటే చాలా బాధేసింది. పంటల సాగు విషయంలో ప్రస్తుతం సంవత్సరం వర్షాలు సరిగా పడక మిర్చి, వరి పొలాలకు నీటి అవసరం. గత సంవత్సరాల కంటే చాలా అవసరం రోజుకు మూడు గంటల కరెంట్‌తో ఒక ఎకర మిర్చిని కూడా సాగు చేయాలేం. మిర్చి, వరి పంటలు నీటిని ఆధారంగా చేసుకుని పంటలు సాగు చేస్తారు. కాంగ్రెస్ మాట వింటే రైతులు పంటలు పండించలేరు. కేసీఆర్ మాట వింటే రైతులకు మంచి జరుగుతుంది.

**– కొండబత్తుల శ్యామ్, పడమటి గుంపు, ప్రేగళ్లపాడు పంచాయతీ, టేకులపల్లి మండలం**

### అమ్మ చనిపోతే రూ.5 లక్షలు బీమా వచ్చింది



అమ్మ చనిపోతే రైతు బీమా రూ. 5 లక్షలు రెండు రోజుల్లో వచ్చింది. కేసీఆర్ ప్రభుత్వం ధరణి ఇచ్చి, రైతులకు మంచి పనులు చేసింది. మా ఇంట్లో అందరికీ ధరణి పాస్ పుస్తకాలు ఇచ్చారు. ప్రభుత్వం మంచి పనులు చేస్తున్నది. 24 గంటల కరెంటుతో మా ఇబ్బందులు తొలిగాయి. ఈసారి కూడా కేసీఆరే వస్తడు. మా ఇంట్లో ఓట్లన్నీ కేసీఆర్ కారు గుర్తుకే వేస్తాం.

**– ఇళ్ళ శేఖర్, అశ్వారావుపేట టౌన్**

### పుష్కలంగా కరెంటు ఇస్తున్నారు



పంటలకు కరెంటు పుష్కలంగా ఇస్తున్నారు. 24 గంటల కరెంటు వల్ల మాకు నచ్చిన, తీరిన సమయంలో మోటర్లు పెట్టుకుంటున్నాము. రాత్రి సమయంలో పొలాలకి వెళ్లాల్సిన తిప్పలు తప్పాయి. రాత్రి వేళ వెళ్లినప్పుడు పాముకాట్లు ఉండేవి. ఇప్పుడా బాధలు లేవు. రైతులమంతా మంచిగా ఉన్నాం. కాంగ్రెస్ వస్తే కరెంటు బాధలు మస్తుగా ఉంటాయి. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ పాలనొద్దు. మళ్లీ సీఎంగా కేసీఆర్ రావాలి.

**– అనుమోలు హనుమంతరావు, రైతు, గుర్రంగూడెం గ్రామం, చంద్రుగొండ మండలం**

### భూముల భద్రతకు కవచం ధరణి



రైతుల వ్యవసాయ భూములకు తెలంగాణ వచ్చాక గొప్ప రక్షణ కవచం ఏర్పాటు చేశారు సీఎం కేసీఆర్. గతంలో వ్యవసాయ భూముల విషయంలో ప్రతి సంవత్సరం రెవెన్యూ ఆఫీస్‌కు వెళ్లి పహాణిని పరిశీలించుకునే వాళ్లం. ఎవరొచ్చి భూమి అనుభవదారి కాలంలో పేరు ఎక్కించుకొని బ్యాంకు రుణం తీసుకుంటాడో తెలియని పరిస్థితి. అప్పుడు ధరణి లేకపోవడంతో జరిగేవి. ఇప్పుడు ధరణి వల్ల ఒక్కసారి పట్టా వస్తే ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చు. ఇప్పుడు ధరణితో ఎలాంటి ఇబ్బంది లేదు. మా మద్దతు కేసీఆర్‌కే, బీఆర్ఎస్‌కే మా ఓటు.

**– బానోత్ నాగేందర్, దాస్‌తండా, టేకులపల్లి మండలం**

### బీఆర్ఎస్ పాలనలోనే రైతులు బాగుపడ్డారు



బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ పంపిణీ చేశారు. బీఆర్ఎస్ పాలనలోనే రైతు రాజయ్యాడు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు కరెంట్ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిందే. కరెంట్ కోసం ఎదురుచూసే దుస్థితి వస్తది. ఈలోపు పంటలు ఎండిపోతాయి. అందుకే మరలా కారు గుర్తుకు ఓటు వేసి భద్రాచలం అభ్యర్థి తెల్లం వెంకట్రావును గెలిపించుకుంటాం.

**– కల్లూరి శంకర్, మంగవాయిబాడవ, పర్ణశాల**

### ధరణి ఉంటేనే మంచిది



ధరణి పోర్టల్ ఉంటేనే రైతులకు మంచిది. కాంగ్రెస్ వాళ్లు చెప్పిన విధంగా ధరణి రద్దు చేసి భూమాత తెస్తే రైతులకు పాత రోజులే. సీఎం కేసీఆర్ వచ్చాక రైతుల భూములకు ధరణితో రక్షణ లభించింది. రైతుల భూ రికార్డులకు ధరణి బ్రహ్మాస్త్రంగా మారింది. ధరణి పెట్టక ముందు రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. భూములకు పట్టాలు లేక నానా ఇబ్బందులు పడ్డారు. ధరణి వచ్చాక సులువుగా రిజిస్ట్రేషన్లు జరిగాయి. రైతుబంధు కూడా వస్తున్నది. ధరణి తీసేస్తే రైతులకు పాత రోజులు వచ్చి, భూ సమస్యలు తలెత్తుతాయి. దళారుల వ్యవస్థ వస్తుంది.

**– సోడె నర్సయ్య, రైతు, జగ్గారం, అశ్వాపురం మండలం**

### మళ్లీ కేసీఆరే సీఎం కావాలి



నా ఓటు కేసీఆర్‌కే. ఆయనే మళ్లీ ముఖ్యమంత్రి కావాలి. ధరణి ఉండాలి, ధరణి వల్ల మా భూములకు ఎంతో భద్రత ఉంది. రైతుబంధు, రైతుబీమా రైతులందరికి వర్తిస్తాయి. కాంగ్రెస్ వాళ్లు వస్తే రైతులు మళ్లీ గోస పడక తప్పదు. అనుభవంతో చెప్తున్న కాంగ్రెస్‌వాళ్ల మాటలు విని మోసపోవద్దు. మళ్లీ కేసీఆర్‌ని గెలిపించుకుంటాం.

**– జుంజురి జానకమ్మ, శ్రీనగర్‌కాలనీ, పర్ణశాల**

### ధరణితో రైతులకు ఉపయోగం



ధరణితో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. గతంలో రెవెన్యూ అధికారులతో చాలా ఇబ్బందులు పడ్డాము. ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తే పూర్వకాలం నాటి పైరవీల రాజ్యం వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిస్తే ధరణి తీసేస్తుంది. అప్పుడు రైతులు చాలా ఇబ్బందులు పడతారు. పాత రోజుల్లో మాదిరిగా భూ వివాదాలు పెరుగుతాయి. రైతులను ఆదుకునేది కేసీఆర్ ప్రభుత్వమే. రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ఇస్తున్నది. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలి.

**– కొవ్వాసి రాజు, దబ్బతోగు గ్రామం, అశ్వారావుపేట మండలం**

### కేసీఆర్‌ది పక్కాగా రైతు ప్రభుత్వం



కేసీఆర్‌ది పక్కాగా రైతు ప్రభుత్వం. తొమ్మిదేండ్లలో ఏ ఒక్క రైతు కూడా భూముల విషయంలో ఇబ్బందులు పడలేదు. ధరణి ఉండాల్సిందే. కాంగ్రెస్ పాలనంటే మోసాలు చేయడమే. ఒకరి భూమిపై మరొకరికి హక్కు కల్పిస్తారు.నిత్యం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తది. మాలాంటోళ్లం గతంలో చాలా ఇబ్బందులు పడ్డాం. దళారులు వస్తారు, ముప్పు తిప్పలు పెడతారు. పాత విధానం బాగాలేకనే సీఎం కేసీఆర్ కొత్తగా ధరణి తీసుకొచ్చిండు. మళ్లీ సారే రావాలి.

**– సంకా రామారావు, రైతు, చంద్రుగొండ గ్రామం/మండలం**

### కాంగ్రెస్‌తో రైతులకు కాళ రాత్రులే



సాగుకు మూడు గంటల కరెంట్ సరిపోతుందన్న కాంగ్రెస్ పార్టీతో రైతులకు కాళ రాత్రులే. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రైతులకు మళ్లీ పాత రోజులు వస్తాయి. నిద్రాహారాలు మాని, చీకట్లో వ్యవసాయ బోరు బావుల వద్ద పడిగాపులు పడాల్సి వస్తుంది. కేసీఆర్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంట్‌తో రైతుల జీవితాల్లో వెలుగులు కన్పిస్తున్నాయి. కాంగ్రెస్‌ను నమ్మితే రైతులకు మళ్లీ చీమ్మ చీకట్లే. మూడు గంటల కరెంట్‌తో రైతులకు కనీసం 20 గుంటల భూమి కూడా తడవదు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోతలతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. మళ్లీ పాత రోజులు వస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు. రైతులకు మంచి రోజులు ఉండాలంటే.. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలి.

**– మిరియాల కృష్ణ, రైతు, మద్రిగూడెం, అన్నపురెడ్డిపల్లి మండలం**